ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
ఆదివారం 24 మే 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# వీఐపీ భద్రతలో అప్రమత్తతే ప్రధాన ఆయుధం

- పీఎస్ఓలు,డాగ్,బాంబ్ స్క్వాడ్ సిద్ధంగా ఉండాలి
- ఏఆర్ పోలీసులకు ఏసీపీ ప్రతాప్ కీలక సూచనలు




# మినరల్.. మాయ



- పుట్టగొడుగుల్ల వెలుస్తున్న వాటర్ ప్లాంట్ లు,?
- ఆరోగ్యం కోసం తాగితే అనారోగ్యం ఎదురయ్యే పరిస్థితి?
- తనిఖీలు చేపట్టాలని కోరుతున్న ప్రజలు,



వివరాలు 11లో

ఎండపల్లి, మే 23, ప్రజా జ్యోతి

ప్రస్తుత జీవనశైలిలో ప్రజలందరూ ప్యూరిఫైడ్ వాటర్ తాగడానికి అలవాటుపడ్డారు. ఆరోగ్యం కోసమని తాగుతున్న మినరల్ వాటర్ , వాటర్ ప్లాంట్ నిర్వాహకుల్ నిర్లక్ష్యం వల్ల ఎక్కువ మొత్తంలో రసాయనాలు కలపడం వల్ల తర్వాత రోజుల్లో అనారోగ్యాల బారిన పడేలా చేస్తోందని పలువురు హెచ్చరిస్తున్నారు,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోనీ కొన్ని గ్రామాల్లో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. జననివాసాల మధ్య వేల ఫీట్ల లోతులో బోరువేసి, నిబంధనలు పాటించకుండా ప్లాంట్ లు ఏర్పాటు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ప్యూరిఫైడ్ వాటర్ పేరుతో తూతూమంత్రంగా బోరు నీటిలో కొన్ని కెమికల్ కలిపి నీరు సరఫరా చేస్తున్నారు. నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్స్ పై అధికారులు తనిఖీలు నిర్వహించి అన్ని పోషక విలువలతో కూడిన మిశ్రమాలు, లవణాలు కలిగి ఉన్నాయని నిర్ధారించి చెప్పే పరిస్థితుల్లో అధికారులు లేరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**బీఐఎస్ నిబంధనలు ఇలా?**

ఒక ప్లాంట్ ఏర్పాటు కోసం నాణ్యమైన పాలిథిలిన్, పాలీ ఫ్రాఫలైన్ తో తయారు చేసిన నీటి డబ్బాలు మాత్రమే వాడాలి. నిత్యంనీటిని నాణ్యత పరిశీలించేందుకు రసాయన ల్యాబ్ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇదేంలేకుండా ఒక రేకుల షెడ్డు, సింథటిక్ ట్యాంక్స్, తక్కువ మొత్తంలో నాసిరకం నీటిశుద్ధి యంత్రంలో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న దుస్థితి నెలకొన్నది. నిబంధనల ప్రకారం పదిసార్లకు పైగా చేయాల్సిన శుద్ధి ప్రక్రియను నాణ్యతలేని రసాయనాలను వాడి 1, 2 సార్లు శుద్ధి చేసి డబ్బాలు నింపుతున్నారు. చౌక రసాయనాలు వాడి 20 లీటర్ల డబ్బాను రూ.10 నుంచి రూ.20



# అనుమతులు లేకుండా 24 తాటి చెట్ల నరికివేతపై ఆగ్రహం

- రాగినేడు గ్రామంలో రైతు చర్యపై గౌడ సంఘం ఫిర్యాదు
- ఎక్సైజ్ శాఖ విచారణకు రంగం సిద్ధం

పెద్దపల్లి ప్రతినిధి, మే 23 ప్రజా జ్యోతి;గ్రామంలో తాటి చెట్ల నరికివేత వివాదాస్పదంగా





# భానుడి ప్రతాపం

3లో..

ఉక్కపోతతో ప్రజలు విలవిల

# రామోజీపేట సీతారామ ఆలయంలో వి హెచ్ పూజలు



ఇల్లంతకుంట మే 23(ప్రజజ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఇల్లంతకుంట మండలం రామోజీపేటలోని శ్రీ సీతా రాముల ఆలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారుడు వి హనుమంతరావు (విహెచ్) శనివారం దర్శించుకున్నారు.ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులై, మొదటిసారిగా శ్రీ సీతారాముల ఆలయంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా తన కుటుంబ సభ్యులతో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముందుగా వచ్చి, కళ్యాణం తో పాటుగా, స్వామివారికి పట్టు వస్త్రాలను అందిస్తూ వస్తున్నారు. శ్రీ సీతారాముల స్వామి దీవెనలతోనే, మరోసారి తనకు పదవి వచ్చిందని, రాష్ట్ర ప్రజలం దరూ, సుభిక్షంగా ఉండాలని దేవుని ప్రార్థించి నట్టు ఆయన పేరొ న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సం గీతం శ్రీనివాస్, సూర దేవరాజు, పసుల వెంకటి, తో పాటుగా అ ర్చకులు సీతారామ శర్మ, తదితరులు పాల్గొన్నారు.



# దుర్వాసన భరించలేకపోతున్నాం

## – డంపింగ్ యార్డ్ ను తరలించండి
## – 14 వ వార్డు ప్రజల డిమాండ్



రామడుగు, మే 23( ప్రజా జ్యోతి) డంపింగ్ యార్డ్ ను తరలించండి దుర్వాసన తట్టుకోలేకపోతున్నామని రామడుగు మండలం గోపాలరావుపేట 14వ వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలోని చెత్తాచెదారాన్ని మొత్తం తీసుకొచ్చి మా వార్డులో వేయడం వల్ల పందులు సంచరించి దుర్గంధం వెదజల్లుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై ప్రయాణించేవాళ్లు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందని ఎప్పటికైనా పాలకవర్గం, అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ ను తరలించాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు.

# డిజిటల్ యుగంలో ఏఐ ఆధారిత నైపుణ్యాలు ఎంతో అవసరం...

## – తెలుగు ఏఐ క్యాంపస్ ఫౌండర్ అశోక్
## – ఉచిత ఏఐ క్లాసులను సద్వినియోగం చేసుకోండి

రామడుగు, మే 23 (ప్రజా జ్యోతి) డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరికి కంప్యూటర్, ఏఐ ఆధారిత నైపుణ్యాలు ఎంతో అవసరమని తెలుగు ఏ ఐ క్యాంపస్ ఫౌండర్ గజ్జల అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, విద్యార్థులు ,ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా ఫ్రీ ఎక్సెల్ బేసిక్ సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ఎక్సెల్ బేసిక్స్, ప్రొడక్టివిటీ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్, స్మార్ట్ వర్కింగ్ టెక్నిక్స్ వంటి సులభమైన పద్ధతిలో నేర్పించనున్నట్లు అశోక్ తెలిపారు. పూర్తిగా బిగినర్ ఫ్రెండ్లీ విధానంలో ఈ శిక్షణ అంది ంచబడుతుందని తెలిపారు. ఇట్టి శిక్షణ మే 25 నుండి 29 వరకు సమయం రాత్రి 8 గంటల నుండి 9 మెంటల్ వరకు ఆన్లైన్ లైవ్ శేషన్ ద్వారా నేర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 9989237381 సంప్రదించాలని కోరారు.



# జేఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బందెల రాజశేఖర్ ఎన్నిక

## ..ప్రభుత్వ విప్ విజయరమణరావును కలిసి ఆశీర్వాదాలు పొందిన జర్నలిస్టు నాయకుడు



పెద్దపల్లి, ప్రతినిధి మే 23 ప్రజా జ్యోతి; ఇటీవల హనుమకొండలో నిర్వహించిన జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జేఎస్ఎస్) రాష్ట్ర ప్రథమ సదస్సులో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన బందెల రాజశేఖర్ శనివారం ఉదయం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరమణరావును మర్యాదపూర్వకంగా కలిశా రు.తమ స్వగ్రామమైన శివపల్లిలోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లిన బందెల రాజశేఖర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా విజయరమణరావు ఆయనను అభినం దిస్తూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని ఆకాం క్షించారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణలో సంఘం కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే సూచిం చినట్లు సమాచారం. రాష్ట్ర స్థాయి బాధ్యతలు చేపట్టిన బందెల రాజశేఖర్‌కు పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

# అనుమతులు లేకుండా 24 తాటి చెట్ల నరికివేతపై ఆగ్రహం





## – రాగినేడు గ్రామంలో రైతు చర్యపై గౌడ సంఘం ఫిర్యాదు
## –ఎక్సైజ్ శాఖ విచారణకు రంగం సిద్ధం

పెద్దపల్లి ప్రతినిధి, మే 23 ప్రజా జ్యోతి;గ్రామంలో తాటి చెట్ల నరికివేత వివాదాస్పదంగా మారింది. గ్రామానికి చెందిన రైతు యాదగిరి రాజయ్య ఎలాంటి ముందస్తు సమాచారం, అధికారిక అనుమతులు లేకుండానే 24 తాటి చెట్లను నరికివేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై గ్రామ గౌడ సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసింది.స్థానికుల వివరాల ప్రకారం, తాటి చెట్లు గౌడ సమాజ జీవనాధారానికి, సంప్రదాయ వృత్తికి కీలకమైన వనరులుగా పరిగణించబడతాయి. అలాంటి చెట్లను గౌడ సంఘం అనుమతి, సంబంధిత శాఖల పరిశీలన లేకుండా నరికివేయడం పట్ల గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఎక్సైజ్ శాఖ అనుమతి లేకుండా చెట్ల తొలగింపు జరగడం పలు అనుమానాలకు తావిస్తోందని గౌడ సంఘం సభ్యులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాగినేడు గౌడ సంఘం నాయకులు పడాల అంజయ్య గౌడ్, తోడేటి తిరుపతి గౌడ్, పొన్నం అంజయ్య గౌడ్, పడాల తిరుపతి గౌడ్ తదితరులు మాట్లాడుతూ, “తాటి చెట్ల నరికివేతకు ముందు గౌడ సంఘానికి సమాచారం ఇవ్వలేదు. ఎక్సైజ్ శాఖ నుంచి కూడా ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. గ్రామంలో ఒక వ్యక్తి స్వచ్ఛందంగా నిర్ణయం తీసుకుని చెట్లను నరికివేయడం సరైంది కాదు” అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంశంపై గౌడ సంఘం ఆధ్వర్యంలో నాయకులు కలిసి ఎక్సైజ్ శాఖ అధికారులను సంప్రదించి ఫిర్యాదు అందజేశారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.మరోవైపు, ఫిర్యాదు స్వీకరించిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఘటనపై విచారణ చేపట్టను న్నట్లు సమాచారం. చెట్ల నరికివేతకు సంబంధించి అనుమతులు తీసుకున్నారా? లేక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారా? అనే కోణాల్లో దర్యాప్తు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.గ్రామంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారగా, విచారణ అనంతరం వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



చిగురు మామిడి/మే 22, ప్రజా జ్యోతి చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన గిరబోయిన రమ్మవ్వ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా, మృతురాలి కుటుంబ సభ్యుల ను శనివారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వార్డు సభ్యులు బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి, 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెసరి రాజా కృష్ణ, గ్రామ ప్రజలు పెసరి శ్రీనివాస్, మంథిని ప్రియాంక, కాబట్టి మంజుల, కాష బోయిన రమేష్, లింగయ్య, బాలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో ఒకరు మృతి



సుల్తానాబాద్, మే 23( ప్రజా జ్యోతి): సుల్తానాబాద్ మున్సిపల్ ఆరవ వార్డు సుభాష్ నగర్ కు చెందిన న్యాతరి మొండయ్య (76) వడదెబ్బతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొండయ్య ఇంటిలోనే ఉంటూ తీవ్ర ఎండ వేడిమి తట్టుకోలేకుండా, వడదెబ్బతో మృతి చెందినట్లు కుమారుడు మహేష్ తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన మొండయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కాగా కుల పెద్దమనిషి మొ ండయ్య మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జాబ్ మేళాలో శ్రీ చైతన్య విద్యార్థుల ఎంపిక




చొప్పదండి ,మే 23 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ లో శుక్రవారం హెటిరో కంపెనీ నిర్వహించిన జాబ్ మేళాలో చొప్పదండి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థినిలు ధరవేణి దీపిక, గుండేటి ఇందు ఎంపిక అయినట్లు కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది. విద్యార్థినులు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్, డైరెక్టర్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్లు అనిల్ కుమార్ వెంగళ హరిప్రసాద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 1983-84 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గంభీరావుపేట మే 23 (ప్రజా జ్యోతి): పూర్వ విద్యార్థుల అపూర్వ సమేళనం. జెడ్ పి హెచ్ ఎస్ లింగన్నపేట. లో 1983–84 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు అందరు శని వారం రోజున హైదరాబాద్ లో అపూర్వ సమ్మేళ నం జరుపుకున్నారు. గంద్ర ప్రవీణ్ రావు కోరుట్లపేట గారి ఆధ్వర్యంలో దాదాపు 43 సంవత్సరాల తర్వాత బాల్య స్నేహితులు అందరు తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకుని ఉదయం నుండి సాయంత్రం వరకు ఎంతో సంతోషం గా గడిపారు.వీరందరు మొదటి సారి తేది 15. డిసెంబర్.2024 నాడు అపూర్వ సమ్మేళనం లింగన్నపేటలోజరుపుకు న్నారు. వీరు మళ్లీ



ఈ సమావేశం జరుపుకోవడంగమనించదగిన విషయం అని. ఈ సమావేశంలో ప్రవీణ్ రావు, బూస లక్ష్మణ్, లక్ష్మి ,పద్మ, ఎస్.శ్రీనివాస్ రెడ్డి, వంగ రాజారాం రెడ్డి, మధుసూదన్ రావు, ముక్తార్ లు పాల్గొన్నారు.

## వరి కొయ్యల దహనం నివారణపై అవగాహన

### – సైదాపూర్ ఎమ్మార్వో గుర్రం శ్రీనివాస్



సైదాపూర్ మే 23 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, సైదాపూర్ మండలంలోని రైతులు ఎవరూ వరి కోతల తర్వాత మిగిలే కొయ్యలను తగులబెట్టవద్దని సైదాపూర్ మండల రెవెన్యూ అధికారి గుర్రం శ్రీనివాస్ గారు కోరారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నేల పైపొరలోని పోషకాలు, మిత్ర పురుగులు నశించి భూమి సారహీనంగా మారుతుందని. వరి కొయ్యల దహనం వల్ల వెలువడె దట్టమైన పొగతో గాలి కలుషితమై, ప్రజల ఆరోగ్యానికి, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధు లకు శ్వాసకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉందని. పర్యావ రణ పరిరక్షణ మరియు వ్యవసాయ భూముల నాణ్యతను కాపాడాలనే ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుందని. రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని ఆయన అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని రైతులకు దీనిపై అవగాహన కల్పించాలని, గ్రామీణ స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు.రైతులందరూ బాధ్యతగా వ్యవహరించి, పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలిపేసే పద్ధతులను అనుసరించి, నేల సారాన్ని కాపాడాలని ఎమ్మార్వో కోరారు. ఈ నిబంధనలను అతిక్రమించి పంట వ్యర్థాలను తగులబెట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.

## భానుడి ప్రతాపం...

### – ఉక్కపోతతో ప్రజలు విలవిల



కోనరావుపేట, మే.23(ప్రజాజ్యోతి)కొనరావుపేట మండలంలో ఎండ తీవ్రత రోజు రోజుకూ పెరుగుతోంది. ఉదయం 7 గంటల నుంచే భానుడు బగ్గు మంటుండగా, మధ్యాహ్నం 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదైంది. సాయంత్రం 4 గంటల సమయంలో కూడా 45.6 డిగ్రీల వేడి కొనసాగడంతో ప్రజలు తీవ్ర ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారు. గాలి లేకపోవడం, తేమ అధికంగా



ఉండటంతో పట్టణంతో పాటు గుట్టల ప్రాంతాల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.రాత్రి వేళల్లో కూడా ఉష్ణోగ్రతలు తగ్గకపోవడంతో ప్రజలకు ఉపశమనం లభించడం లేదు. వడగాల్పుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల వరకు బయటకు రావద్దని, ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తీసుకోవాలని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దీంతోపాటు వడదెబ్బకు మండలంలో ఇప్పటివరకు ముగ్గురు మృతి చెందారు. ఉదయం ఉపాధి హామీ పనికి వెళ్లిన కూలీలకు ఎండ తీవ్రతతో అస్వస్థ కు గురవుతున్నారు. ప్రభుత్వం పని జరిగే చోట ఎలాంటి భద్రత కల్పించకపోవడంతో కూలీలు వడదెబ్బతో మృతి చెందారు. గతంలో అన్ని గ్రామాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేవారు కానీ ఇప్పుడు అవి మర్చిపోయారు. ఏదేమైనా బానుడు ప్రతాపం తగ్గితేనే ప్రజలు గ్రామాలలో తమ పని తాను చేసుకుంటారని కొందరు ఎండ తీవ్రతకు పని చేయక ఇంట్లోనే ఉంటున్నారు. దీంతో చాలా ఇబ్బంది పడుతున్నారు. భానుడి ప్రతాపం ఎప్పుడు తగ్గుతుందోనని ఎదురుచూస్తున్నారు.

# ఉపాధిహామీ కూలీలకు వడదెబ్బపై అవగాహన సదస్సు

## – విశ్రాంత ఆరోగ్య అధికారి



**తిమ్మాపూర్,మే 23 ( ప్రజాజ్యోతి )**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో యాదవులపల్లి వద్ద ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సామాజిక ఆరోగ్య అధికారి గడ్డమీది రామమూర్తి పాల్గొని, ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.వడదెబ్బ లక్షణాలు అయిన తలనొప్పి, నీరసం, అధిక దాహం, తల తిరగడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే నీడలో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.కూలీలు ఎండలో పనిచేసే సమయంలో తరచుగా నీరు,మజ్జిగ,ఒఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని, మధ్యాహ్న వేళల్లో తలకు గుడ్డ లేదా టోపీ ధరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు ఒఆర్ఎస్ పాకెట్లు,మజ్జిగ పాకెట్లు పంపిణీ చేసి, మీ ఆరోగ్యం మీ బాధ్యత" అంటూ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.గ్రామ ప్రజలు,కూలీలు ఈ కార్యక్రమాన్ని అభిన ందించారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి చింతకింది చంద్రశేఖర్, ఫెయిల్డ్ అసిస్టెంట్ మాతంగి శకుంతల, ఆశా కార్య కర్తలు నాయిని రజిత, బొర్ర అనిత, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు నుంచి పడి గీత కార్మికుడు మృతి

## – శంకరపట్నం మండలం చింతలపల్లిలో విషాదం

**శంకరపట్నం: మే 23 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో చింతలపల్లి గ్రామానికి చెందిన పైడిపల్లి మొండయ్య గీత కార్మికుడు తాటి చెట్టు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. ఈ ఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది .చింతలపల్లికి చెందిన ఉపాధి కోసం రోజూ మాదిరిగానే సాయంత్రం5 గంటల ప్రాంతంలో గ్రామ శివారులోని తాటి చెట్టు ఎక్కాడు. కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి సుమారు 30 అడుగుల ఎత్తు నుంచి కిందపడ్డాడు. తలకు బలమైన గాయం కావ డంతో అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు, 108 సిబ్బందికి సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది వచ్చి పరిశీలించగా అప్పటికే మరణించినట్లు ధృవీ కరించారు.మృతుడు గీత వృత్తిపైనే ఆధారపడి జీవనం



సాగిస్తున్నాడు. ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారు.గీత కార్మికుడి అకాల మరణంతో చింతలపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ప్రభుత్వం మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని, గీత కార్మికులకు ప్రమాద బీమా వర్తింపజేయాలని గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# ప్రజల భద్రతే లక్ష్యం..వలస కార్మికులపై ప్రత్యేక దృష్టి

## – ఇతర రాష్ట్రాల వలస కార్మికుల పూర్తి వివరాల నమోదు

## –కొత్తపల్లి ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్



**కరీంనగర్ క్రైం,మే 23,ప్రజాజ్యోతి:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణను మరింత బలోపేతం చేయడానికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చి స్థానికంగా నివసిస్తూ వివిధ రంగాల్లో పనిచేస్తున్న వలస కార్మికుల వివరాల నమోదు ప్రక్రియను కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రారంభించినట్లు కొత్తపల్లి ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో నేపాల్, బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి వచ్చి స్థానికంగా ఉపాధి పొందుతున్న కార్మికుల వ్యక్తిగత వివరాలు,ని వాస చిరునామాలు, పనిచేస్తున్న ప్రాంతాలు వంటి సమాచా రాన్ని సేకరించి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సం దర్భంగా శనివారం కొత్తపల్లి స్టేషన్ హౌస్ అధికారి ట్రైనీ ఐపీఎస్ సోహం సునిల్ మాట్లాడుతూ,శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ,అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన కోసం వలస కార్మికుల వివరాల నమోదు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొ న్నారు అదేవిధంగా స్థానిక యజమానులు,కాంట్రాక్టర్లు తమ వద్ద పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికుల పూర్తి వివరాలను సమీప పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయించాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పర్యవేక్షణ సులభమవుతుందని, నేర నియంత్రణకు కూడా తోడ్పడుతుందని అధికారులు తెలిపారు.ఈ నమోదు కార్యక్రమంలో పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు,



# వి ఓ ఏ ల సమ్మెబాట



**ఇల్లంతకుంట 23(ప్రజాజ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గ్రామ సంఘాల సహాయకులు (వీఓఏ)లు శుక్రవారం నుంచి నిరవధిక సమ్మె బాట పట్టారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బైఠాయించి తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేపట్టారు.కనీస వేతనం రూ.20 వేలు చెల్లించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని వీఓఏలు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతి, రూ.20 లక్షల సాధారణ, ఆరోగ్య బీమా, ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. 58 జీవోను సవరించాలి 58 ఏళ్లకు పదవీ విరమణ వయసు నిర్ణయించి రిటైర్మెంట్ ప్రయోజనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.పదేళ్లుగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా మాకు కనీస వేతనం లేదు. ఉద్యోగ భద్రత లేదు. డిమాండ్లు నెరవేరే వరకు నిరవధిక సమ్మె విరమించేది లేదు" అని వీఓఏలు స్పష్టం చేశారు.ఈ ఆందోళనలో గౌడుగు బాలలక్ష్మి అధ్యక్షురాలు బంగారు అంజలి, కార్యదర్శి మహంకాళి ఉమారాణి, కోశాధికారి సహా మండలంలోని వీఓఏలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు లో అవకతవకలను నివారిం చాలని .టీఆర్ఎస్ రాస్తారో కో.



**కాల్వ శ్రీరాంపూర్ మే 23,(ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలో గల .వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు. జరుగుతున్నాయని .వాటిని నివారించి వెంటనే. వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని .టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు .ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.దీనితో వాహనాల రాకపోక లు తీవ్ర అంతరాయం కలిగింది. సంఘటనను తెలుసుకున్న ఎస్ఐ పోలీస్ సిబ్బందితో చేరుకొనిచేరుకొని. శాంతింప చేశారు .దీనితో రాస్తారోకో విరమిం పచేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ వ్యాధుల నుండి హెచ్ పి వి వ్యాక్సిన్ బాలికలకు రక్షణ



**తిమ్మాపూర్, మే 23 ( ప్రజాజ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో శనివారం గర్భాశయ క్యాన్సర్ నివారణ కొరకు హెచ్ పివి వ్యాక్సిన్ ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దాదాపు ఎనిమిది మంది బాలికలకు వ్యాక్సిన్ వేయటం జరిగింది,గ్రామంలోని ప్రతి బాలిక ఆరోగ్యంగా, సురక్షితంగా, ఉండాలని ఈ వ్యాక్సిన్ ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుండి బాలికలకు రక్షణ కలుగుతుందని తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్య సిబ్బందికి, ఆశా వర్కర్లకు, అంగన్ వాడీ టీచర్లకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సజిదా అతారి,డాక్టర్ జావేరియా ఇమ్రోజ్, ఏఎన్ఎం పద్మ,వార్డు సభ్యులు బోయిని శంకరయ్య బావండ్ల ప్రవీణ్ కనపర్తి చంద్రశేఖర్ ఆశకార్యకర్తలు ఎలుక విజయలక్ష్మి, శ్వేత, కర్ర అరుణ, తదితరులు పాల్గొన్నారు

## అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్‌కు కొత్త కమిటీ

### సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని సభ్యుల సంకల్పం





**ఇల్లందకుంట, మే 23 (ప్రజాజ్యోతి):** ఇల్లందకుంటలోని అన్న పూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ (నిత్యాన్న సత్రం) స్థాపించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన సభ్యుల సమావేశంలో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. "జై అన్నపూర్ణ.. జై వాసవి మాత.. జై శ్రీరామ్" నినాదాల మధ్య జరిగిన సమావేశంలో సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ సేవా కార్యక్రమాలపై సభ్యులు సమీక్ష నిర్వహించారు. గత రెండేళ్లుగా నిత్యాన్న సత్రం ద్వారా అనేక మంది నిరుపేదలకు భోజన సదుపాయం కల్పిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరింత మందికి సేవలు అందించేలా కార్యక్రమాలను విస్తరించాలని నిర్ణయించారు.కొత్త కమిటీలో అధ్యక్షుడిగా చిదురాల శ్రీనివాస్, కార్యదర్శిగా దొడ్డ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా గుండా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులుగా ఎలుగూరి రమేష్, గౌరవ అధ్యక్షులుగా కాసం నగేష్ బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య సలహాదారులుగా సుద్దాల శ్రీనివాస్, గౌరిశెట్టి సాంబమూర్తి నియమితుల య్యారు .ఉపాధ్యక్షులుగా సూదం సత్యనారాయణ, గంగిశెట్టి ప్రభాకర్, కంభంపాటి శివశంకర్ ఎన్నికయ్యారు. అదనపు కార్యదర్శిగా కొమురవెల్లి శివకుమార్ బాధ్యతలు చేపట్టగా, సహాయక కార్యదర్శులుగా దేవునూరి వెంకటేశ్వర్లు, గుండా కేదారి, కండెం వేణు నియమితులయ్యారు. ఆర్గనైజర్‌గా రేణికుంట రాజును ఎన్ను కున్నారు.సభ్యులు మాట్లాడుతూ సమాజ సేవే ప్రధాన లక్ష్యంగా సంస్థ ముందుకు సాగుతోందని తెలిపారు. నిత్యాన్న సత్రం ద్వారా ఆపన్నులకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని పేర్కొన్నారు. కొత్త కమిటీ సభ్యులను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# వీఐపీ భద్రతలో అప్రమత్తతే ప్రధాన ఆయుధం

**- పీఎస్ఓలు,డాగ్,బాంబ్ స్క్వాడ్ సిద్ధంగా ఉండాలి**

**- ఏఆర్ పోలీసులకు ఏసీపీ ప్రతాప్ కీలక సూచనలు**




**కరీంనగర్ క్రైం,మే 23,ప్రజాజ్యోతి:** ప్రజాప్రతినిధులు,వీఐపీల భద్రతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పీఎస్ఓలు,బాంబ్ డిస్పోజల్ (బీడీ), డాగ్ స్క్వాడ్ సిబ్బంది అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కరీంనగర్ ఏఆర్ ఏసీపీ ప్రతాప్ ఆదేశించారు.శనివారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని తన కార్యాలయంలో ఏఆర్ సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రామాణిక విధానాలు ఖచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. చిన్న పొరపాటు కూడా తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.పీఎస్ఓలు వీఐపీల భద్రతనే ప్రథమ కర్తవ్యంగా భావించి ఆయుధాల నిర్వహణ,రూట్ చెకింగ్, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.డాగ్ స్క్వాడ్ హ్యాండ్లర్లు తమ శునకాల పట్ల ప్రేమ, ఓపికతో వ్యవహరిస్తూ వాటి ఆరోగ్యం,ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. "హ్యాండ్లర్ మెదడు -- కుక్క ముక్కు" సమన్వయంతోనే ఆపరేషన్లు విజయవంతమవుతాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (అడ్మిన్) రజినీకాంత్,ఆర్ఎస్సైలు నీలవేణి రాజు, కార్తీక్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నేరాల నివారణకు వలస కూలీల తనిఖీలు

**-ఇల్లందకుంట మండలంలో పోలీసుల ప్రత్యేక డ్రైవ్**



**ఇల్లందకుంట, మే 23(ప్రజాజ్యోతి):** ఇటీవల వివిధ ప్రాంతాల్లో చోటుచేసుకుంటున్న నేర సంఘటనల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రజల భద్రత దృష్ట్యా జమ్మికుంట రూరల్ సీఐ, ఇల్లందకుంట ఎస్సై ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలు, ఇటుకబట్టీలు మరియు కూలీల నివాస ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన వలస కూలీల పూర్తి వివరాలను సేకరించారు. కూలీల ఆధార్, చిరునామా, పని చేస్తున్న ప్రదేశాల వివరాలతో పాటు వారి ఫింగర్ ప్రింట్లను కూడా తనిఖీ చేసి నమోదు చేశారు. ఇటీవల నేరాల్లో బాహ్య రాష్ట్రాలకు చెందిన వ్యక్తుల ప్రమేయం ఉన్న ఘటనలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను పనులకు తీసుకొచ్చే యజమానులు, కాంట్రాక్టర్లు తప్పనిసరిగా వారి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌కు అందించాలని సూచించారు. కూలీల వివరాలు నమోదు చేయకుండా పనుల్లో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే నేపాల్ దేశం నుంచి వచ్చిన వ్యక్తుల వివరాలను కూడా సేకరించి, స్థానికంగా నివసించే సమయంలో చట్టాలను పాటిస్తూ సక్రమంగా ఉండాలని అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసు లకు సమాచారం అందించాలని గ్రామస్తులకు సూచించారు.మండలంలోని ఇటుకబట్టీల్లో పనిచేస్తున్న కూలీల వివరాలను కూడా ప్రత్యేకంగా నమోదు చేశారు. కార్మికుల భద్రత, ప్రజల రక్షణ మరియు నేరాల నియంత్రణ కోసమే ఈ తనిఖీలు చేపడుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మండల వ్యాప్తంగా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.



# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**– సర్పంచ్ గాదపాక దీపిక.**

**కోనరావుపేట, మే.23(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం మర్థనపేట గ్రామంలో నీ ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ గాదపాక దీపిక వెంకటేష్,మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా,వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కూలీల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఎండల సమయంలో కూలీలు తగిన జాగ్రత్తలు పాటించాలని ఎక్కువగా నీరు మజ్జిగ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పునీత్, వార్డు సభ్యులు శ్రీనివాస్, శేఖర్, లక్ష్మణ్, జ్యోతి, మానస, నిర్మల, లలిత, పాల్గొన్నారు.



# చేయూత లబ్ధిదారులు తప్పనిసరిగా 'లైవ్ అథెంటికేషన్' చేసుకోవాలి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ,మే,23:ప్రజాజ్యోతి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పింఛన్ల లైవ్ అథెంటికేషన్, ధ్రువీకరణ ప్రక్రియ వేములవాడ పట్టణంలో ముమ్మరంగా కొనసాగుతోంది. శనివారం పట్టణంలోని 4వ వార్డు పరిధిలో నిర్వహిస్తున్న అన్ని రకాల పింఛన్ లబ్ధిదారుల ఆధార్ అప్‌డేట్ ప్రక్రియను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్థానిక వార్డు కౌన్సిలర్ తోట రాజుతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల బయోమెట్రిక్ వివరాల నమోదును పర్యవేక్షించి, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ లబ్ధిదారులకు పింఛన్లు ఎటువంటి ఆటంకం లేకుండా నిరంతరాయంగా అందాలనే ఉద్దేశం తోనే ప్రభుత్వం ఈ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టిందని తెలిపారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు పొందుతున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఆధార్ కార్డుతో లైవ్ అథెం టికేషన్ పూర్తి చేయించుకోవాలని సూచించారుఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తే



సాంకేతిక కారణాల వల్ల ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని, కాబట్టి లబ్ధిదారులందరూ అప్రమత్తంగా ఉండి గడువులోగా వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలని కోరారు. వార్డులోని పింఛన్ లబ్ధిదారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని, ఇంకా ఎవరైనా ఆధార్ అప్‌డేట్ చేసుకోని వారు ఉంటే వెంటనే ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందాలనేదే తమ లక్ష్యమని ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### -కలెక్టర్ కోయ శ్రీహర్ష
### -అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావులేకుండా పని చేయాలి
### -ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం
### రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి మే-23 ప్రజా జ్యోతి;రామగుండం నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో చేపడుతున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులు, మున్సిపల్ రోడ్ల అభివృద్ధి, రెవెన్యూ శాఖ పనులు, డ్రెయినేజీ నిర్మాణాలు, ఆర్ ఙ బి, పంచాయతీరాజ్ శాఖ పనులు, 2బిహెచ్‌కే గృహ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించినట్లు తెలిపారు.అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఏ పని కూడా ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని, పనుల అమలులో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడంలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని, పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు సురేష్, బి. గంగయ్య, సీపీవో రవీందర్, ఈఈ పీఆర్,ఆర్.ఙబి. ఈ.ఈ.భావ్ సింగ్ ,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శంకరపట్నం లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం ముఖ్యఅతిథిగా ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి,

శంకరపట్నం: మే 23 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లాశంకరపట్నం మండల పరిధిలో వి ఎస్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి విచ్చేసి క్రికెట్ టోర్నమెంట్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన జెండా ఊపి టోర్నమెంట్ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువతతో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడమే ఈ టోర్నమెంట్ ఉద్దేశం క్రీడలు క్రమశిక్షణను నేర్పుతాయి యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలి అని పిలుపునిచ్చారు తన పేరు మీద క్రికెట్ కప్పు ఇవ్వడం ఆనందంగా ఉందని ప్రతిభ కలిగిన క్రీడా కారులకు ప్రోత్సహించి అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు ఈ సందర్భంగా వెలుగునీడ స్వచ్ఛంద సేవ సంస్థ



అధ్యక్షులు మోరే గణేష్ పలు సేవా కార్యక్రమాలతో పాటు క్రీడా కార్యక్రమాలు కూడా నిర్వహించడం అభినందనీయమని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో వెలుగునీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడుమోరే గణేష్ తో పాటు బండారి తిరుపతి గారు బసవయ్య గౌడ్ ఊకంటి మధుకర్ నేరెళ్ల సంతోష్ గాజుల మహేష్ రాయిని రమేష్ మనోచారి నిలవేణి మహేష్ దాసారపు శివ స్వామి కోరపెల్లి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మక్కల నిల్వ గోదామును

## ప్రారంభించిన. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



కాల్వ శ్రీరాంపూర్ మే 23 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మొక్కల ధాన్యం నిల్వ గోదామును మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి తదితరులు శనివారం రోజున ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజమల్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ నవీన సదయ్య. కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ. సర్పంచ్ బంగారు రమేష్. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. ఉప సర్పంచ్ గోలి సుధాకర్. డైరెక్టర్ రవి .తదితరులు పాల్గొన్నారు.

## రీయింబర్స్‌మెంట్ బకాయిల నిరసన దీక్షకు బీసీ విద్యార్థి సంఘాల మద్దతు

పెద్దపల్లి ప్రతినిధి మే 23 ప్రజా జ్యోతి; యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్తా చేపట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం నిర్వహిస్తున్న నిరాహార దీక్షకు రాష్ట్ర బీసీ విద్యార్థి జనరల్ సెక్రటరీ పి. హరి కృష్ణ యాదవ్ మద్దతు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.13,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయడంతో పాటు జీవో నెంబర్ 7ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో రాకేష్ దత్తా నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని శనివారం సందర్శించిన పి. హరి కృష్ణ యాదవ్ విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో పేద, బీసీ మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత విద్య కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారుతున్నాయని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని ఆయన హెచ్చరించారు. విద్య హక్కును కాపాడే దిశగా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ నిరాహార దీక్ష కార్యక్రమంలో రాజం సుస్మిత్, గణేష్ వెల్పుల, రాజు కుక్క, వంశీ కుక్క తదితరులు పాల్గొని విద్యార్థులకు మద్దతు తెలిపారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



గంగాధర మే 23: (ప్రజా జ్యోతి): మండలంలోని గర్షకుర్తి రైతు వేదికలో శనివారం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించారు.ఆర్ఎర్ఎస్-పొలాస శాస్త్రవేత్తలు స్వాతి, డాక్టర్ రవి, ఎంఏవో శ్రీనివాస్ హాజరై రైతులకు శాస్త్రీయ సలహాలు అందించారు. యూరియా సమతుల్య వినియోగం, నాణ్యమైన వరి సన్న రకాల ఎంపిక, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతులతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఏఈఓ గోపిచంద్, పాల్గొన్నారు.

# కొలనూరులో అగ్నిప్రమాదం..

## – కాలి బూడిదైన ఈత, తాటివనం...



కోనరావుపేట, మే .23(ప్రజా జ్యోతి) కొనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో శనివారం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామ శివారులో గౌడ సంఘానికి చెందిన ఈత, తాటవనం అకస్మాత్తుగా మంటల్లో చిక్కుకుంది. క్షణాల వ్యవధిలోనే మంటలు వనమంతటా వ్యాపించడంతో తాటి, ఈత చెట్లు పూరిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదం స్థానిక గౌడ కులస్తులను కోలుకోలేని దెబ్బతీసింది. సుమారు 60 కుటుంబాలు ఈ వనంపైనే ఆధా రపడి కల్లు గీస్తూ, తమ జీవనాన్ని సాగిస్తున్నాయి. చేతికొచ్చిన వనం కళ్ల ముందే బూడిదైపోవడంతో గీత కార్మికులు కన్నీరు మున్నీరవుతున్నారు. మా పొట్ట కొట్టిన ఈ ప్రమాదం మమ్మల్ని రోడ్డున పడేసింది అంటూ బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సర్వస్వం కోల్పోయిన తమ కుటుంబాలను ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని గౌడ సంఘం నాయకులు, బాధితులు కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 29 పోస్టులు మంజూరు: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

## గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం.



గంగాధర మే 23: (ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని మధుర నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తెలంగాణ ప్రభుత్వం భారీగా ఉద్యోగ పోస్టులను మంజూరు చేసిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. కళాశాలలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మొత్తం 29 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే సత్యం పేర్కొన్నారు.మంజూరైన పోస్టులు మొత్తం 29 అందులోరెగ్యులర్ టీచింగ్ పోస్టులు: 20 (అధ్యాపక పోస్టులు)నాన్-టీచింగ్ పోస్టులు: 6 (కార్యాలయ సిబ్బంది)అవుట్‌సోర్సింగ్ పోస్టులు: 3 (సహాయక సిబ్బంది) ఉన్నాయని తెలిపారు.ఈ పోస్టుల భర్తీతో గంగాధర పరిసర ప్రాంతాల గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందుతుందన్నారు.నియోజకవర్గ విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ పోస్టులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వార్డుల అభివృద్ధికి ప్రజలు సహకరించాలి: ?మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ,మే.23:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇందు కు ప్రజల భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. శనివారం పట్టణంలోని 15వ వార్డు పరిధిలో గల లాలపల్లి ప్రాంతంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన మురుగుకాల్వ (డ్రైనేజీ) పనులకు మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి కొలతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ పుల్కం రాజు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక సహకారంతో వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకుంటున్నామని వివరించారు. పట్టణంలో ప్రధానంగా వేధిస్తున్న సమస్యలపై ప్రత్యే క దృష్టి సారించామని, ఇందులో భాగంగా తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ, పారిశుద్ధ్య పనులను అత్యంత త్వరి తగతిన పూర్తి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో లాల పల్లి



పరిధిలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ సమస్యలు తలెత్త కుండా శాశ్వత ప్రాతిప దికన ఈ నూతన నిర్మాణ పనులు చేపడ ుతున్నట్లు తెలిపారు. ఎక్కడా నాణ్యత లోపించకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ సుందరీకరణ, మౌలిక వసతుల కల్పనలో వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి పనుల నిర్వహణను విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ అనన్య, టీపో అన్వేష్, సిబ్బంది పాల్గొన్నారు. వార్డు సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన వొడితల ప్రణవ్



జమ్మికుంట, మే 23(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆపద సమయంలో అండగా నిలుస్తూ హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారని జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ కార్యకర్త మహమ్మద్ సలీం పాషా కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని వొడితల ప్రణవ్ తరఫున జమ్మికుంట కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం అందజేశారు. సలీం పాషా కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనుకాగా నాయకులు వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తను తన కుటుంబ సభ్యుడిగా భావించే నాయకుడు వొడితల ప్రణవ్ అని కొనియాడారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి సహాయం చేస్తూ పెద్ద దిక్కుగా నిలుస్తున్నారని తెలిపారు. సలీం పాషా మృతి పార్టీకి తీరని లోటని, ఆయన కుటుంబానికి ఈ కష్ట సమయంలో ప్రణవ్ బాబు అండగా నిలవడం మానవత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీలో అవినీతి ఆరోపణలు..

## – అధికారులు విచారణ చేపట్టాలని వినతి
## – కాంగ్రెస్ నాయకులు పుదారి రేణుక – శివ

జమ్మికుంట మే 23 (ప్రజాజ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిపై అవినీతి, అక్రమ వసూళ్ల అధికార దుర్వినియోగానికి సంబంధించిన ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారులు విచారణ చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు పుదారి రేణుక – శివ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగాల పేరుతో, జీతాల పెంపు పేరుతో మరియు ఇతర పనుల నిమిత్తం ప్రజల నుంచి, కార్మికుల నుంచి భారీ మొత్తాల్లో అక్రమ వసూళ్లు జరిగాయని ఆరోపించారు. సంబంధిత ఉద్యోగిపై గతంలో విజిలెన్స్ విచారణలు, ఏసీబీ దాడులు జరిగినట్లు ప్రచారం జరిగినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఒక సాధారణ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి భారీ ఆస్తులు సంపాదించాడనే ఆరోపణలు ఉన్నప్పటికీ అధికారులు మౌనంగా ఉండటం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. సంబంధిత వ్యక్తి ఆస్తులు, ఆదాయ వనరులు మరియు ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని, గతంలో జరిగిన ఏసీబీ దాడులు మరియు విజిలెన్స్ నివేదికలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. ఉద్యోగాల పేరుతో జరిగిన అక్రమ వసూళ్లపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని, విచారణ పూర్తయ్యే వరకు విధుల నుంచి సస్పెండ్ చేయాలని లేదా



తొలగించాలని డిమాండ్ చేశారు. అవినీతి రహిత పారదర్శక పాలన కోసం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# అనుమతి లేని సీసీ కెమెరాల తొలగింపు

### – 28వ వార్డు ప్రజల ఫిర్యాదుకు స్పందించిన కౌన్సిలర్ ఒగ్గు రమేష్



**జమ్మికుంట, మే23 ( ప్రజాజ్యోతి ) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో ప్రైవేటు వ్యక్తులు రోడ్లకు ఇరువైపులా దాదాపు 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంపై స్థానిక ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కెమెరాల ద్వారా వార్డులోని ప్రజల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ వారి వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తున్నారని, ప్రజల మనోభావాలు దెబ్బతింటున్నాయని వార్డు ప్రజలు కౌన్సిలర్ ఒగ్గు రమేష్‌కు ఫిర్యాదు చేశారు. ప్రజల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్న కౌన్సిలర్ ఒగ్గు రమేష్, వార్డు సభ్యుల కోరిక మేరకు మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి శుక్రవారం ఆ ప్రైవేటు వ్యక్తి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తొలగించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఒగ్గు రమేష్ మాట్లాడుతూ, సీసీ కెమెరాలు ప్రజల భద్రతకు, నేరాల నివారణకు ఉపయోగపడే విధంగా ఉండాలని, అయితే ప్రజల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే విధంగా వాటిని వినియోగించడం సరైన పద్ధతి కాదన్నారు. నగరపంచాయతీ, పోలీసు శాఖల అనుమతులు లేకుండా రోడ్లపై కెమెరాలు ఏర్పాటు చేసి, వాటి నియంత్రణను వ్యక్తిగత ఇంట్లో ఉంచుకోవడంపై వార్డు ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు.ప్రజల హక్కులు, గోప్యతను పరిరక్షించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని పేర్కొన్న ఆయన, భవిష్యత్తులో ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల సంక్షేమం, భద్రత, గోప్యతకు ప్రాధాన్యత ఇస్తూ మున్సిపాలిటీ చర్యలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.స్థానిక ప్రజలు కౌన్సిలర్ తక్షణ స్పందనపై హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వేములవాడ రూరల్ అధ్యక్షుడును సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు



**వేములవాడ,మే,23:ప్రజాజ్యోతి.** కాంగ్రెస్ పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులుగా నియమితులైన సోయనేని కరుణాకర్ పటేల్ శనివారం రోజున ఘనంగా సత్కరించడం జరిగింది గతంలో తను రెండు పర్యాయాలు సర్పంచ్ గా గ్రామం లో మండలంలో పార్టీకి అందించి నసేవలనుగుర్తించుకొనిపార్టీఇచ్చిన పిలుపుకు పార్టీ కార్యక్రమాలు తూచాతప్పకుండాఅమలుచేస్తూ పార్టీకి విధేయుడై విధేయులుగా ఉంటూశాసనసభ్యులువేములవాడఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శీనన్న ఆశయ సాధన కొరకు కృ షిచేస్తూమరొకసారిపార్టీలోఉన్నతమైనపదవినితనకుఅప్పగించడం సంతోషం గా ఉంది అన్నారు ఈ సందర్భంగా ఆయనను కలిసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం వి ద్యాసాగర్ పటేల్ చెట్ల తిరుపతి పోరెడ్డి రవీందర్ కార్య కర్తలు నా యకులు పాల్గొనడం జరిగింది

# చంద్రగిరిలో తప్పిన అగ్ని ప్రమాదం





**వేములవాడ,మే,23:ప్రజాజ్యోతి.** వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామంలోని రైతుల పొలాల్లో శనివారం అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. పొలాల్లోని గడ్డి, వ్యర్థాలకు నిప్పు అంటుకోవడంతో మంటలు వేగంగా విస్తరించాయి. గమనించిన స్థానికులు వెంటనే గ్రామ సర్పంచ్ ముత్త సంజన, మహేష్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సర్పంచ్ సంజన మహేష్ వెంటనే స్పందించి అగ్నిమాపక శాఖ, పోలీసుల కు సమాచారం ఇచ్చారు. అదే సమయంలో గ్రామ యువకులను సమీకరించుకుని సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అధికారులు వచ్చేలోపే స్థానిక యువకులతో కలిసి మంటలు పక్క పొలాలకు వ్యాపించకుండా సర్పంచ్ అప్రమత్తంగా వ్యవహరించారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు చేరుకోవడంతో అందరూ కలిసి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పిందని రైతులు ఊపిరి పీల్చుకున్నారు

**అప్రమత్తంగా ఉండాలి: సర్పంచ్ సంజన**

ఈ సందర్భంగా సర్పంచ్ సంజన మహేష్ మాట్లాడుతూ.. రైతులు, ప్రజలు పొలాల వద్ద అగ్నిప్రమాదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాద సమయంలో వెంటనే స్పందించి సహకరించిన అగ్నిమాపక, పోలీస్ సిబ్బందికి, అలాగే సమర్థవంతంగా పనిచేసిన గ్రామ యువతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రంగారావుపల్లిలో అగ్నిప్రమాదం



**గంగాధర మే 23: (ప్రజా జ్యోతి)** మండలం రంగారావుపల్లి గ్రామంలో శనివారం వేకువజామున మూడు నుండి నాలుగు గంటల ప్రాంతంలో కరెంటు షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. ఒక కిలో మీటర్ వరకు మంటలు గ్రామంలోని ఇండ్లకు దగ్గరగా రావడం జరిగిందనీ సర్పంచ్ దాసరి శంకరయ్య తెలిపారు. మంటల్లో కొబ్బరి చెట్లు, ఈత చెట్లు, గడ్డి కుప్పలు, గడ్డి కట్టలు పాత ఇండ్ల కట్టెలు పూర్తిగా దగ్ధమైపోయాయి. పెద్ద ఎత్తున విస్తరించి చుట్టుపక్కల ఉన్న ఇండ్ల ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడంతో చుట్టు ప్రక్కల ఇండ్ల ప్రజలు చాలా మంది మంటలను ఆర్పడంలో త్రాగునీరు మోటార్ల పంపులను వాడుకొని మంటలు విస్తరించకుండా ఆర్పి వేశారని ఆయన తెలిపారు. హుటాహుటిన సర్పంచ్ అందుబాటులో ఉన్న నీటి ట్యాంకర్ తో మంటలను ఆర్పేందుకు కృషి చేశారు. వేసవికాలంలో మంటలు ఎక్కడైనా అనుకోని విధంగా ప్రమాదం జరిగితే గ్రామపంచాయతీ నీటి ట్యాంకర్ ను వాడుకోవాలని గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య ప్రజలకు సూచించారు. ఎండాకాలంలో షార్ట్ సర్క్యూట్‌తో, పొలాల్లో మంటలు గడ్డి కాల్చడం ద్వారా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. శనివారం సాయంత్రం అగ్ని ప్రమాదం జరిగిన చోటుకు గ్రామ సర్పంచ్ శంకరయ్య, కార్యదర్శి మౌనిక, వెళ్లి ప్రజలతో మాట్లాడరు.

## మహిళలు,కూలీలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన

### – జిల్లా కోఆర్డినేటర్ దయా అరుణ



**ధర్మారం, మే 23 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని ఖమ్మర్ ఖాన్‌పేట గ్రామంలో శనివారం జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హమాలీలు, రైతులు,మహిళలు మరియు ఉపాధి హామీ కూలీలకు మహిళా శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవల గురించి వివరించారు.ఈ సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, మహిళలు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బుర్ర లచ్చన్న పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని వివోఏల సమ్మె



కొనరావుపేట , మే.23(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండల కేంద్రంలో ఐకేపీ, వీఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) సెర్ప్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో నిరవధిక సమ్మె నిర్వహిం చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న వీఓఏల సమస్యలను ప్రభుత్వం పట్టిం చుకోవడంలేదని కనీస వేతనం రూ. 20 వేలు ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలని అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని, సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించడంతో పాటు 58 జీఓను సవరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఐకెపి వివో ఏలు పాల్గొన్నారు

## కొదురుపాకలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సువీన్ యాదవ్‌కు సన్మానం



బోయినిపల్లి,మే 23( ప్రజా జ్యోతి) బోయినిపల్లి మండలం, కొదురు పాక గ్రామంలో నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మన బోయిన సువీన్ యాదవ్‌కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. బోయినిపల్లి ప్యాక్స్ చైర్మన్ జోగినపల్లి వెంకటరామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, రజక సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాలొ న్నారు.ఈ సందర్భంగా నాయకులు సువీన్ యాదవ్‌ను శాలు వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యువ నాయకత్వంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సువీన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం, మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## డీజీపిని మర్యాదపూర్వకంగా కలిసిన కవ్వంపల్లి



తిమ్మాపూర్ మే 23 ( ప్రజాజ్యోతి) :- తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిసత్యనారాయణ శని వారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు.

# 20 ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తున్న వివోఏల ఆవేదన - సమ్మె

బోయినిపల్లి, మే 23( ప్రజా జ్యోతి) బోయినిపల్లి మండలం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న వివోఏలు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె నిర్వహించారు. చాలీచాలని జీతాలతో పాటు అదనపు ఆన్‌లైన్ పనులు కూడా చేయించుకుంటున్నారని, అయినప్పటికీ శ్రమకు తగిన వేతనం ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గత ఐదు రోజులుగా కొనసాగుతున్న ఈ సమ్మెలో నెలకు కనీసం రూ.20 వేల వేతనం ఇవ్వాలని, తమను సెర్ప్ ఉద్యోగు లుగా గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ స్యలు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని హెచ్చ రించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు మంత్రి మనెమ్మ మాట్లాడుతూ వివోఏలు ఎన్నో సంవత్సరాలుగా గ్రామీణ పేదల



అభివృద్ధికి కృషి చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు తమ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. మండల అధ్యక్షురాలు గుండేటి వరలక్ష్మి మాట్లాడుతూ తక్కువ జీతాలతో కుటుంబాలను పోషిం చడం కష్టంగా మారిందని తెలిపారు.ఈ సమ్మెలో వివోఏ యూ నియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# తాళం వేసి ఉన్న ఇల్లులే లక్ష్యంగా రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

**-17.5 గ్రాముల బంగారు ఆభరణాలు,14.5 తులాల వెండి ఆభరణాలు,మూడు ద్విచక్ర వాహనాలు,ఒక ఆటో,రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం**

**- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పీ నాగేంద్రచారి.**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే 23 (ప్రజాజ్యోతి) వ్యసనాలకు అలవాటు పడి జులయిగా తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల మటాను సిరిసిల్ల పోలీస్ లు చాక చక్యంగా పట్టుకు న్నారు డీస్పీ నాగేంద్రచారి శనివారం నిందుతులను మీడియా ముందు ప్రవేశ పెట్టి నిందితుల వివరాలు తెలిపారు 1.ఆడెపు రవి తండ్రి శ్రీనివాస్, 25 సం లు, ఊరు్.నగర్ సిరిసిల్ల2.సామల్ల బాలకిషన్ తండ్రి దేవయ్య, 26 సం లు, ఊరు నిమ్మపల్లి గ్రా మం, కోనరావుపేట మండలం.ప్రస్తుతం సుభాష్ నగర్ వేముల వాడ3.బోదాసు గోపి తండ్రి రాములు,19 సం లు, ఊరు చింతల్ టాన గ్రామం, వేములవాడ అర్బన్ మండలం4. వేముల సాయి చరణ్ రెడ్డి తండ్రి లక్ష్మ రెడ్డి, 19 సం లు, ఊరు విద్యనగర్ సిరిసిల్ల5. గాజులవేణి అరుణ్ కుమార్ తండ్రి వెంకటేశం, 23 సం లు, ఊరు కొలనూర్ గ్రామం, కోనరావుపేట మండలం6. మూల అభిలాష్ తండ్రి లక్ష్మన్, 19 సం లు, ఊరు వేల్జిపూర్ గ్రామం ఇల్లంతకుంట మండలం, ప్రస్తుతం విద్యనగర్ సిరిసిల్ల7. శీలం సంతోష్ రెడ్డి తండ్రి లింగారెడ్డి, 41 సం లు, ర్ ఊరు అనుపురం వేములవాడ8. కస్తూరి సాయితేజ తండ్రి కిషన్, 24 సం లు, ఊరు నార్మల గ్రామం, గంభిరావుపేట మండలం ప్రస్తుతం మొర్రైపల్లీ గ్రామం ముస్తాబాద్ మండలం. సిరిసిల్ల బి. వై నగర్ కి చెందిన అడెపు రవి అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని పగలు సమయాల్లో పట్టణంలో రెక్కీ చేసి తన స్నేహితులు సామల్ల బాలకిషన్, బోదాసు గోపి, వేముల సాయి చరణ్ రెడ్డి, గాజులవేణి అరుణ్ కుమార్, మూల అభిలాష్ లతో ఒక ముఠాగా ఏర్పడి రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.అడెపు రవి గతంలో 18 దొంగతనం కేసులలో జైలుకు వెళ్లి వచ్చినప్పటికీ వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాక మళ్లీ నేరాలకు పాల్పడలని నిర్ణయించు కుని,దొంగతనాలు చేస్తు బంగారు,వెండి ఆభరణాలను అమ్మితే వచ్చిన డబ్బులతో జల్సాలు చేయాలని నిర్ణయించుకు న్నారు. అందులో భాగంగా తేది 26-04-2026 నుండి 21-05-2026 వరకు సిరిసిల్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు ఇండ్లలో రాత్రి సమయంలో తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడ్డారని ,ఇంటి యజమానుల ఫిర్యాదు మేరకు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా,తేది 23-05-2026 రోజున ఉదయం నిందుతులు ఏదైనా పెద్ద దొంగతనం చేద్దామని అనుకోని ఆటోలో సిరిసిల్ల కు వస్తుండగా నమ్మదగిన సమాచారంతో సిరిసిల్లలోని ఎల్లమ్మ సర్కిల్ వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.అదుపులోకి తీసుకున్న నిందుతులను విచారించగా దొంగతనం చేసిన బంగారు ఆభరణాలు ముస్తాబాద్ లోని కస్తూరి సాయితేజ కి, కొన్ని బంగారు మరియు వెండి ఆభరణాలు వేములవాడలోని శీలం సంతోష్ రెడ్డి కి అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసినామని చెప్పగా వారి వద్ద నుండి బంగారు వెండి ఆభరణాలు,నగదు 1500/- రూ.,మోటార్ సైకిళ్ళు,ఆటో స్వాదిన పరుచుకొని ఈరోజు రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ గారు తెలిపారు.నిందుతులను పట్టుకోవడంలో కృషి చేసిన పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది పుల్కమ్ శ్రీనివాస్, శ్రీకాంత్ , మారుతి, రవి , నాంపెల్లి శ్రీనివాస్, నాగరాజు లను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# యుద్ధ ప్రాతిపదికన ధాన్యం మిల్లులకు తరలింపు

**– వేగవంతంగా లోడింగ్ -- అన్‌లోడింగ్.**

**– జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



గంగాధర మే 23: (ప్రజా జ్యోతి): కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నామని శనివారం కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. శనివారం రాత్రి గంగాధర మండలంలోని మధుర్‌నగర్, నారాయణపూర్, లక్ష్మీదేవిపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో జరుగుతున్న ధాన్యం లోడింగ్ ప్రక్రియను వారు సమీక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగంగా ధాన్యం లిఫ్టింగ్ చేపడుతూ, మిల్లులకు తరలిస్తున్నామని పేర్కొన్నారు. మిల్లుల వద్ద కూడా అన్‌లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఇంకా ఎంత ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది, ఎంత మేర లోడింగ్ పెండింగ్‌లో ఉంది, ఎన్ని లారీలు అవసరం, రైతులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా వంటి అంశాలపై అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మేరకు వెంటనే లారీలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని, సత్వరమే ధాన్యాన్ని లిఫ్టింగ్ చేసి మిల్లులకు తరలిస్తున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో గన్నీ బ్యాగుల కొరత ఉందా, లారీలు సమయానికి వస్తున్నాయా, లోడింగ్ -- అన్‌లోడింగ్ పనులు సక్రమంగా జరుగుతున్నాయా వంటి విషయాలపై కూడా అధికారులు రైతులతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం మరింత సత్వరంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను చేపట్టి రైతులకు ఎలాంటి నష్టం ఇబ్బందులు రాకుండా చూడాలని ఎమ్మెల్యే సూచించారు.

**గంగాధరలో గోదాం పరిశీలన**

గంగాధర లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పరిశీలించారు. గోదాంలో ఎన్ని మెట్రిక్ టన్నుల బస్తాలు నిల్వ చేసుకోవచ్చు సామర్థ్యం ఎంత అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో నుంచి ధాన్యాన్ని తరలించి భద్రపరచినందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే పోలీస్ కమిషనర్ గట్టు బూత్కూర్లో రైస్ మిల్లును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు డిఎం రజనీకాంత్ పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నాణ్యతతో బైపాస్ రోడ్డు పనులు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దకల్వల నుండి అప్పన్నపేట వరకు

12 కిలోమీటర్ల మేర జంగిల్ క్లియరెన్స్ పనులు మొదలు

వేసవి తీవ్రత దృష్ట్యా కార్మికుల భద్రతకు

ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి బైపాస్ రోడ్డు పనులను

క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, మే-23 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పెద్దకల్వల నుండి అప్పన్నపేట వరకు 12 కిలోమీటర్ల మేర జంగిల్ క్లియరెన్స్ పనులు మొదలయ్యాయని, వాటితో పాటు ప్రస్తుతం మట్టి పోసే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలని, పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడవద్దని స్పష్టం చేశారు. వేసవి తీవ్రత దృష్ట్యా పనులు నిర్వహిస్తున్న కార్మికులకు అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్మికులకు తాగునీరు, విశ్రాంతి వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పనులు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ పర్యటనలో ఈ ఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్టె విత్తనాలు

**– మండల వ్యవసాయాధికారి జ్యోతి**



**కొడిమ్యాల, మే 23, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్టె విత్తనాలు పంపిణీ చేస్తుందని మండల వ్యవసాయాధికారి జ్యోతి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని సొసైటీలో విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్యాక్స్ ఛైర్మన్ రాజనర్సింగరావు, సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొడిమ్యాల, పూడూరు, తిర్మలాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మరియు ఆగ్రోస్ కేంద్రాల్లో జనుము, జీలుగ పచ్చిరొట్టె విత్తనాలు 50 శాతం రాయితీతో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు సంబంధిత రైతువేదికలో ఏఈఓ వద్ద పర్మిట్ తీసుకుని విత్తనాలు పొందవచ్చున్నారు. జీలుగ 30 కిలోల సంచి ధర రూ.2452.50 కాగా, జనుము 40 కిలోల సంచి ధర రూ.3110గా నిర్ణయించినట్లు వెల్లడించారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ ప్రతులతో రావాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఏఈఓ తేజస్విని, పాక్స్ సీఈఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కారు అదుపుతప్పి స్తంభానికి డి .ఒకరికి గాయాలు




**కాల్వ శ్రీరాంపూర్ మే 23 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండ లంలోని మీర్జంపే ట్ గ్రామానికి చెందిన మూ లరాజు కారు తో మ ల్యాల వైపు వెళుతుం డగా కారు అదుపు తప్పి స్తంభానికి ఢీ కొట్టింది .దీంతో కారు లో ఉన్న రాజు కు పలు చోట్ల తీవ్ర గాయా ల య్యాయి .గాయాల పాలైన రాజు ను చికిత్స నిమిత్తం పలువురు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రాథమిక వైద్య అందించిన డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ ద్వారా పెద్దపల్లికి తరలించారు.

## వడదెబ్బతో కూలీ కార్మికుడు మృతి

**భార్య విషాదంలో మునిగిన ఘటన –**

**– బాధిత కుటుంబానికి అండగా 31వ వార్డు కౌన్సిలర్**



**పెద్దపల్లి ప్రతినిధి మే 23 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి పట్టణంలోని ముత్యాల పోచమ్మవాడలో విషాద ఘటన చోటుచేసు కుంది. వడదెబ్బకు గురై ఫయాజ్ (52) అనే కూలీ కార్మికుడు మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం ఫయాజ్ జండా చౌరస్తా వద్ద రోజువారీ కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగించేవాడు. అతనికి సంతానం లేకపోవడంతో భార్యతో కలిసి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల తీవ్ర ఎండల కారణంగా అస్వస్థతకు గురైన ఫయాజ్ పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు తెలిసింది. భర్త మృతి వార్తతో అతని భార్య తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయింది. కుటుంబ సభ్యులు, స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ విషయం తెలుసుకున్న 31వ వార్డు కౌన్సిలర్ ఆసుపత్రికి చేరుకుని సంబంధిత వైద్యులతో మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టారు. అనంతరం ఫయాజ్ పార్థివ దేహాన్ని వారి స్వగృహానికి తరలించే ఏర్పాట్లు చేశారు. బాధిత కుటుంబానికి స్థానికులు సానుభూతి తెలిపారు.

## కొండగట్టు అంజన్న దర్శకంచుకున్న ఎస్ పి



మల్యాల,మే 23, ప్రజా జ్యోతి :కొండగట్టు అంజన్న ను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం దర్శించుకు న్నారు. ఆలయానికి వచ్చిన ఎస్పీ కి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం జరిపించారు. ప్రత్యేక పూజల అనంతరం ఉప ప్రధాన అర్చకుడు మారుతి ప్రసాద్ ఎస్పీకి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు చంద్ర శేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, స్థానిక ఎస్సై నరేష్ తదితరులు ఉన్నారు.

## కొండగట్టు అంజన్న నిత్యాన్నదాన సత్రం కు లక్ష విరాళం



మల్యాల, మే 23, ప్రజా జ్యోతి: కొండగట్టు ఆంజనేయస్వామి నిత్య అన్నదాన సత్రానికి ఒక భక్తుడు లక్ష రూపాయల విరాళం అందజేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రోటి గూడ వాస్తవ్యులు ఉప్పు కిరణ్ శ్రీలత దంపతులు కొండగట్టు అంజన్న దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఉచిత అన్నదానం నిమిత్తము నిత్యాన్నదానంకు ఒక లక్ష రూపాయలు విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ అధికారులు విరాళాధాతకు రసీదు అందజేశారు .ఉప ప్రధాన అర్చకులు శ్రీ మారుతీ ప్రసాద్ శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందించారు.

## తాటిపెల్లిలో అగ్నిప్రమాదం..

### 50కి పైగా ఈత చెట్లు దగ్ధం...



జగిత్యాల రూరల్, మే 23 (ప్రజాజ్యోతి): జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామంలోని నరసయ్య కుంట సమీపంలో జరిగిన అగ్నిప్రమాదం గీత కార్మికులను రోడ్డున పడేసింది. గ్రామానికి చెందిన కంచి నారాయణ కు చెందిన ఈత చెట్ల లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి 50కి పైగా ఈత చెట్లు పూర్తిగా కాలిపోయాయి.ఈ ప్రమాదం వల్ల నారాయణతో పాటు, ఆ చెట్లపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మరికొందరు గీత కార్మికులు ఒక్కసారిగా ఉపాధిని కోల్పోయారు. కళ్లముందే తమ జీవనాధారమైన ఈత చెట్లు కాలిబూడిదవ్వడంతో కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి, నష్టపోయిన తమను ఆదుకోవాలని గీత కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మినరల్ వాటర్ పేరిట మాయ,?

- పుట్టగొడుగుల్ల వెలుస్తున్న వాటర్ ప్లాంట్ లు ,?
- ఆరోగ్యం కోసం తాగితే అనారోగ్యం ఎదురయ్యే పరిస్థితి?
- తనిఖీలు చేపట్టాలని కోరుతున్న ప్రజలు,



ఎండపల్లి, మే 23, ప్రజా జ్యోతి ప్రస్తుత జీవనశైలిలో ప్రజలందరూ ప్యూరిఫైడ్ వాటర్ తాగడానికి అలవాటుపడ్డారు. ఆరోగ్యం కోసమని తాగుతున్న మినరల్ వాటర్ , వాటర్ ప్లాంట్ నిర్వాహకుల్ నిర్లక్ష్యం వల్ల ఎక్కువ మొత్తంలో రసాయనాలు కలపడం వల్ల తర్వాత రోజుల్లో అనారోగ్యాల బారిన పడేలా చేస్తోందని పలువురు హెచ్చరిస్తున్నారు,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోనీ కొన్ని గ్రామాల్లో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. జనవాసాల మధ్య వేల ఫీట్ల లోతులో బోరువేసి, నిబంధనలు పాటించకుండా ప్లాంట్ లు ఏర్పాటు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ప్యూరిఫైడ్ వాటర్ పేరుతో తూతూమంత్రంగా బోరు నీటిలో కొన్ని కెమికల్ కలిపి నీరు సరఫరా చేస్తున్నారు. నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్స్ పై అధికారులు తనిఖీలు నిర్వహించి అన్ని పోషక విలువలతో కూడిన మిశ్రమాలు, లవణాలు కలిగి ఉన్నాయని నిర్ధారించి చెప్పే పరిస్థితుల్లో అధికారులు లేరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**బిఐఎస్ నిబంధనలు ఇలా?**

ఒక ప్లాంట్ ఏర్పాటు కోసం నాణ్యమైన పాలిథిలిన్, పాలీ ప్రొఫలైన్ తో తయారు చేసిన నీటి డబ్బాలు మాత్రమే వాడాలి. నిత్యంనీటిని నాణ్యత పరిశీలించేందుకు రసాయన ల్యాబ్ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇదేంలేకుండా ఒక రేకుల షెడ్డు, సింథటిక్ ట్యాంక్స్, తక్కువ మొత్తంలో నాసిరకం నీటిశుద్ధి యంత్రంలో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న దుస్థితి నెలకొన్నది. నిబంధనల ప్రకారం పదిసార్లకు పైగా చేయాల్సిన శుద్ధి ప్రక్రియను నాణ్యతలేని రసాయనాలను వాడి 1, 2 సార్లు శుద్ధి చేసి డబ్బాలు నింపుతున్నారు. చౌక రసాయనాలు వాడి 20 లీటర్ల డబ్బాను రూ.10 నుంచి రూ.20 కూల్ వాటర్ కు 40 నుండి 50 వరకు విక్రయిస్తున్నారనీ ప్రజలు ఆరోపిస్తున్నారు,

**కలుషితంగా నీటి సరఫరా డబ్బాలు..?**

రెండు, మూడు దశల్లో కడగాల్సిన నీటి డబ్బాలను కడగకుండానే ఆటో ట్రాలీలో ఉంచి వాటర్ నింపుతున్నారని తెలుస్తోంది.ట్రాలీలో ఉండే డబ్బాలో నాచు కూడా పేరుకు పోయి ఒక రకమైన వాసన వెదజల్లుతుందని, వాటిని హోటల్లో గృహ సముదాయాలకు దుకాణాలకు ఆటోల ద్వారా సరఫరా చేస్తున్నారు. అక్కడ నీటిని వాడేలోపు మరోరోజు నిల్వ ఉండడంతో నీటిలో సూక్ష్మజీవులు ఉత్పన్నమై తాగిన వారికి ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇప్పటికే వైద్య నిపుణులు మినరల్ వాటర్ తాగడంతో మోకాళ్ల నొప్పులు వస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎంత మోతాదులో రసాయనాలు కలపాలో తెలియకపోవడంతో వారు చేసే తప్పిదాల వల్ల ప్రజలకు గొంతు కీళ్ల నొప్పులు శరీరం తేమ కూలిపోవడం, జీర్ణ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

**అధికారులు తనిఖీలు చేపట్టాలి ?**

నిబంధనలు పాటించకుండా ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్స్ పై అధికారుల దృష్టి సారించి,తనిఖీలు చేపట్టాలని ,ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులను కట్టడి చేయాలని నీటి శుద్ధి ప్రక్రియ చేయకుండా నిర్వహిస్తున్న ప్లాంట్లను తనిఖీ చేసి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నాణ్యత ప్రమాణాలను అతిక్రమించి నిర్వహిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## గౌడ కులస్థులను ప్రభుత్వం ఆదుకోవాలి

**– జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్**



కథలాపూర్, మే 23(ప్రజాజ్యోతి): మండలంలోని ఇప్పపెల్లి గ్రామంలో శనివారం ఈత వనం అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. అగ్నికి ఆహుతైన ఈతవనాన్ని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదంతో ఈత చెట్ల ఆధారంగా జీవనం సాగిస్తున్న కుటుంబాలు ఒక్కసారిగా ఉపాధిని కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ఘటన వల్ల దాదాపు 5 ఎకరాల్లో 2 వేల ఈత చెట్లు దగ్ధం అవ్వడంతో సుమారు వంద కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతినడమే కాకుండా వారి జీవనాధారం పూర్తిగా నాశనమైందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు ఇటీవల చాలాచోట్ల జరుగుతుండడంతో గౌడ కులస్తులు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి జీవనాధారం కోల్పోయిన కుటుంబాలకు తక్షణ సహాయం అందించడంతో పాటు నష్టపరిహారం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అగ్నిప్రమాదానికి గల కారణాలను అధికారులు సమగ్రంగా విచారించి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వెంట సర్పంచ్ నవీన్, గౌడ కులస్తులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

## – జిల్లా అదనపు కలెక్టర్ ,బి. ఎస్ లత,

**ఎండపల్లి, మే 23,ప్రజా జ్యోతి** ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలనీ జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత (రెవెన్యూ)అన్నారు శనివారం జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండల ంలోని మారేడు పల్లి , ముంజంపల్లి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భ గా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అలాగే ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా



చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎడ్ల అనిల్ కుమార్,అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వా హకులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేసిన అడిషనల్ కలెక్టర్



**కొడిమ్యాల, మే 23 (ప్రజాజ్యోతి):** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి చెస్, బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు గౌతం కృష్ణ, హర్షిత్‌లకు జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ బహుమతులు ప్రదానం చేసినట్లు ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య తెలిపారు. జగిత్యాల స్వామి వివేకానంద స్టేడియంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎస్‌వో డాక్టర్ రవికుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ వాణి-శ్రీనివాస్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

# అగ్నికి ఆహుతైన ఈతవనం

## – ఉపాధి కోల్పోయిన గౌడ్ అన్నలు
## – గౌడ్ కుటుంబాలను ఆదుకోవాలి
## – మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



**మల్యాల,మే 23, ప్రజా జ్యోతి:** మండలంలోని తక్కళ్ళ పెల్లి గ్రామంలో అగ్నిప్రమాదానికి గురై దాదాపు 1800 ఈత తాటిచెట్లు తో పాటుగా రైతుల గడ్డివాములు కూడా శుక్రవారం కాలిపోయాయి. ఎవరూ లేని సమయంలో రాచుకున్న కారు చిచ్చు దావాలంల వ్యాపించి గౌడ్ అన్నను కోలుకోలేని దెబ్బ తీసింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ బాధిత గౌడ్ అన్నలను రైతులను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈతవనాలపైనే ఆధారపడి జీవిస్తున్న దాదాపు 150 గౌడ కుటుంబాలు ఉపాధి కోల్పోయిన పరిస్థితి నెలకొందని అన్నారు. చెట్లు పూర్తిగా కాలిపోవడంతో కుటుంబాలు రోడ్డున పడిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టంపై పూర్తి స్థాయి సర్వే నిర్వహించి బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. గౌడ సంఘ సొసైటీలకు కొత్త ఈతచెట్లు మంజూరు చేసి తాటివనాల పునరుద్ధరణ చేపట్టాలని కోరారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం గౌడలకు పన్నుల రద్దు 5లక్షల ప్రమాద బీమా వంటి చర్యలతో అండగా నిలిచిందని గుర్తు చేశారు. ప్రస్తుతం మాత్రం గౌడల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎండాకాలంలో తరచూ ఈతవనాలు అగ్నికి ఆహుతవుతున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు అవసరమన్నారు. కలెక్టర్, ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు 1,లక్ష రూపాయల ఆర్థిక సాయిచేసి ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

# దగ్ధమైన ఈత వనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

## ఇచ్చిన మాట ప్రకారం 24 గంటల్లోనే బోరు



**కొడిమ్యాల, మే 23,(ప్రజాజ్యోతి):** మండలంలోని కోనాపూర్ గ్రామంలో అగ్నికి ఆహుతైన ఈత వనాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి శనివారం పరిశీలించారు. గౌడ కులస్థులకు చెందిన సుమారు 2 వేల ఈత చెట్లు కాలిపోవడంతో గీత కార్మికులు తీవ్ర నష్టపోయారని అన్నారు. ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈత వనం ఎండిపోకుండా వెంటనే చర్యలు చేపట్టి, ఇచ్చిన మాట ప్రకారం 24 గంటల్లోనే బోరు మోటార్ వేయించారు. దీంతో గీత కార్మికులు, గౌడ సంఘ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం అవసరం

**మేడిపల్లి, మే 23 ప్రజాజ్యోతి** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జాతీయ హరితదళం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో మేడిపల్లి కే.జి.బి.వి పాఠశాలలో పర్యావరణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవి శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై గీతాలు ఆలపించడంతో పాటు నాటికలు ప్రదర్శిం చారు. అలాగే డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో ప్రకృతి పరిరక్షణపై చైతన్యం పెంపొందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ హరితదళం జగిత్యాల జిల్లా కోఆర్డినే టర్, పర్యావరణ రాయబారి మచ్చ రాజశేఖర్ మాట్లాడుతూ వాయు కాలుష్యం వల్ల ఆస్తమా, ఊపిరితిత్తుల వ్యాధులు పెరుగు తున్నాయ ని, జల కాలుష్యం కారణంగా తాగునీటి కొరత ఏర్పడుతోందని




తెలిపారు. చెట్లను అధికంగా నరుకడం వల్ల వర్షపాతం తగ్గుతోం దని, ప్లాస్టిక్ వినియోగం పెరగడం భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ప్రతి విద్యార్థి ఇంటి పరిసరాల్లో మొక్క లు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పుస్తకాలు, నోట్ బుక్స్‌ను వృథా చేయకుండా కాగితాన్ని ఆదా చేయాలని, పర్యా వరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. చిత్రలేఖనం, నాటికలు, గీతాల పోటీలలో ప్రతిభ కనబ రిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అంద జేశారు. కార్యక్రమంలో కే.జి.బి.వి స్పెషల్ ఆఫీసర్ నిషాద్ సహెద్, సంగీత, జ్యోతి, ఎంఐఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య



**మల్యాల, మే 23, ప్రజాజ్యోతి:** సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన లంబాడి పెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గంధం అఖిలేష్ (23) తండ్రి లక్ష్మణ్ అని యువకుడు బొంబాయిలో కూలి పని చేసుకుంటూ జీవిస్తూ గత వారం క్రితమే స్వగ్రామానికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం ఏడు గంటల సమయంలో కుటుంబ సభ్యులు లేచి చూసేసరికి తన కొడుకు అయిన అఖిలేష్ తన ఇంటిలోని సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని చనిపోయి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యులను విచారించగా గతంలో ఒక అమ్మాయితో ప్రేమలో పడి వారి ఇరువురి మధ్య మనస్పర్ధలు వచ్చినందుకు గాని మరి ఏ ఇతర కారణం చేతగాని మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని తన తండ్రి గంధం లక్ష్మణ్ తండ్రి దిగంబర్ అను అతడు దరఖాస్తు ఇవ్వగా దరఖాస్తు ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ ఐ నరేష్ కుమార్ తెలిపారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ...



**కోరుట్లరూరల్, మే 23 (ప్రజాజ్యోతి):** కోరుట్ల రూరల్ మండలం మోహన్ రావు పేట గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు గ్రామ ఉపసర్పంచ్ జాన వెంకటేష్ తన సొంత ఖర్చులతో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.?ఈ వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో, పనిలో ఉన్న కూలీల ఆరోగ్యందెబ్బతినకూడదనే ఉద్దేశంతో ఆయన ఈ కార్య క్రమాన్ని చేపట్టారు. కూలీలకు తాగునీరు, మజ్జిగ అందు బాట ు లో ఉంచడంఅభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.?ఈ కార్య క్రమంలో వార్డు మెంబర్ బొల్లిశెట్టి రాజేందర్, జాన శ్రీనివాస్, పూజారి నరేష్, జంగిలి ధనుంజయ్, నందగిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాల దాహార్తి తీర్చడానికి దాతృత్వం చూపిన ఎన్నారై కోల శ్రీనివాస్



**రాయికల్, మే 24 (ప్రజా జ్యోతి)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో నిరుపయోగంగా ఉన్నటువ ంటి నీటితొట్టిని, బోరు బావి మోటారు లేక పశువులకు ఎండాకాలంలో తీవ్రమైన ఉష్ణోగ్రతల మధ్య నీరు దొరకని ఇబ్బం దికర పరిస్థితు లలో గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కోల శ్రీనివాస్ పరిస్థితులను అర్థం చేసుకొని కొత్తవాడలో నిరుపయోగంగా ఉన్నటువంటి నీటి తొట్టి అపరిశుభ్రంగా పిచ్చి మొక్కలతో ఉన్నటు వంటి ప్రాంతాన్ని జెసిబి సహాయంతో తొలగించి అదేవిధంగా బోరుబావికి మోటారు లేని సమస్యను గుర్తించి నూతన మోటార్ను తెప్పించి బిగించి వినియోగంలోకి తేవడం జరిగింది. ఇట్టి విషయంలో చొరవ చూపి మూగజీవాల దాహార్తి తీర్చడానికి సేవా భావంతో ముందుకు వచ్చినటువంటి



కోల శ్రీనివాస్ ను రైతులు, గ్రామ ప్రజలు అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఎన్ఆర్ఐ కోల శ్రీనివాస్ మాట్లాడుతూ నా వంతుగా నా గ్రామానికి నాకు తోచినంత వరకు సహాయం చేయడంలో ముందుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎనుగంటి లింగారెడ్డి దశమందం మధు ఎనుగంటి గణేష్ ఎనుగంటి లచ్చన్న ఎనుగంటి పెద్ద లింబయ్య గడ్డం భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో రూ. 23 లక్షల విలువైన 117 దొంగిలించబడిన మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేత

## సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా పోలీస్ ప్రధాన అధికారి అశోక్ కుమార్

## కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక వెబ్సైట్ ద్వారా ఇప్పటివరకు 1,838 ఫోన్ల స్వాధీనం

## సాంకేతిక నైపుణ్యం కనబరిచిన ప్రత్యేక పోలీసు బృందానికి ప్రశంసలు




**జగిత్యాల ప్రతినిధి, మే 23 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా పరిధిలో పోగొట్టుకున్న మరియు చోరీకి గురైన సుమారు 23 లక్షల రూపాయల విలువైన 117 మొబైల్ ఫోన్లను పోలీసులు సాంకేతిక సహాయంతో స్వాధీనం చేసుకుని శనివారం బాధితులకు అందజేశారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా పోలీసు ప్రధాన అధికారి అశోక్ కుమార్ మరియు అదనపు పోలీసు ప్రధాన అధికారి చేతన్ నితిన్ చేతుల మీదుగా ఈ ఫోన్లను బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోయినా లేదా దొంగతనానికి గురైనా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక మొబైల్ గుర్తింపు నమోదు వెబ్సైట్ ద్వారా వాటిని తిరిగి పొందవచ్చని భరోసా ఇచ్చారు. ఈ వెబ్సైట్‌లో వినియోగదారులు తమ వివరాలను నమోదు చేసుకుంటే పోయిన మొబైల్స్‌ను సులభంగా కనిపెట్టే ఆస్కారం ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఫోన్ల రికవరీ కోసం ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఒక ప్రత్యేక అధికారి, ఒక ప్రధాన కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్స్‌తో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ వెబ్సైట్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,838 ఫోన్లను (మూడు కోట్ల అరవై ఏడు లక్షల అరవై వేల రూపాయల విలువైనవి) రికవరీ చేసి బాధితులకు అందించినట్లు ఆయన పేర్కొన్నారు.సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడీ కొట్టించి డబ్బులు దండుకుంటున్నారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నకిలీ ఫోన్ కాల్స్, అంతర్జాతీయ నంబర్ల నుండి వచ్చే పిలుపుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అజ్ఞాత వ్యక్తులకు మీ బ్యాంక్ వివరాలు, రహస్య సంఖ్యలు వంటి వ్యక్తిగత వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని కోరారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే ఉచిత సహాయక నంబర్ 1930 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, లేదా స్థానిక పోలీసు స్టేషన్లను సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా ఎవరైనా పాత ఫోన్లు కొనే ముందు సదరు ఫోన్ యొక్క ప్రత్యేక గుర్తింపు సంఖ్యను నమోదు చేసి చెక్ చేసుకోవాలని, తద్వారా ఆ ఫోన్ దొంగిలించబడినదా లేదా అనే విషయం తెలుస్తుందన్నారు. ఎవరికైనా రోడ్డుపై మొబైల్స్ దొరికితే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌లో గాని, లేదా సంబంధిత యజమానులకు గాని అప్పగించాలని కోరారు. పోయిన సెల్ ఫోన్ల పట్ల అశ్రద్ధ వహిస్తే అందులోని వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం అయి, వ్యక్తిగత మరియు సామాజిక భద్రతకు భంగం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫోన్లు అందుకున్న బాధితులు తాము మొబైల్స్ పోగొట్టుకున్న విధానాన్ని, పోలీసులు స్పందించిన తీరును పంచుకుంటూ ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా బాధితురాలైన రచన తనకు తన తండ్రి పుట్టినరోజు కానుకగా ఇచ్చిన మొబైల్ ఫోన్ పోవడంతో తీవ్ర నిరాశకు గురైందని, పోలీసులు ఆ ఫోన్ వివరాలను ప్రత్యేక వెబ్సైట్‌లో నమోదు చేసి రికవరీ చేసి ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేసింది. మరో బాధితురాలు మంజుల తన కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయానికి వెళ్లిన సమయంలో ఆమె మొబైల్ ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించగా, ప్రత్యేక పోలీసు బృందం సాంకేతిక ఆధారాలతో దానిని విజయవంతంగా వెతికిపట్టుకుంది. అలాగే వరుణ్ కుమార్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో ప్రమాదానికి గురై తన ఫోన్ పోగొట్టుకోగా, పోలీసు బృందం వెంటనే వెతికి ఆ ఫోన్‌ను రికవరీ చేసి అతనికి తిరిగి అందజేసింది. ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించి రికార్డు స్థాయిలో మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన సాంకేతిక విభాగపు అధికారి దినేష్, ప్రత్యేక బృంద ప్రధాన కానిస్టేబుల్ మహుముద్, కానిస్టేబుల్స్ అజర్, అనూష, ప్రశాంత్‌లను జిల్లా పోలీసు ప్రధాన అధికారి మరియు అదనపు పోలీసు ప్రధాన అధికారి ప్రత్యేకంగా అభినందించి వారికి నగదు బహుమతులు అందజేశారు.